జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 22 | డిసెంబర్ | 2025 • పేజీలు : 5

## లక్ష్యసాధనకై దృష్టి సారించాలి...

**పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి**

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




చర్ల, డిసెంబర్ 21:(ప్రజా జ్యోతి):చర్ల మండలంలో ఆదివారం పెద్ద మిడిసి లేరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ ,యువతకు వివిధ జీవనోపాధికి సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు .ముందుగా సరస్వతి దేవి

మిగతా 2 లో...





## భద్రాచలంలో మినీ స్టేడియం నిర్మాణంకు కృషి చేస్తా...

**క్రీడల్లో గెలుపోటములు సహజం**

**భద్రాచలంలో 7-ఏ-సైడ్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాచలం, డిసెంబర్ 21 ,ప్రజాజ్యోతి : భద్రాచలంలోని ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ క్రీడలలో సాధన చేయడానికి , జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేకంగా క్రీడలకు సంబంధించిన స్టేడియంను పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణానికి కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు సూచించారు. ఆదివారం భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నిర్వహిస్తున్న 7–ఏ–సైడ్ స్టేట్ లెవెల్

మిగతా 2 లో...

## కూర్మావతారంలో భద్రాద్రి రామయ్య

**స్వామివారికి భక్తుల నీరాజనం**

**నేడు వరాహావతారంలో దర్శనం.**



భద్రాచలం, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి : క్షీరాబ్ధి సమయాన మందరగిరిని తన వీపున మోసి దేవతలకు అమృతం అందించిన కూర్మావతారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనమిచ్చారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని కూర్మావ తారంలో అలంకరించారు. తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి స్వామివారికి సుప్ర భాత సేవ నిర్వహించారు. ఆరాధన, నివేదన అనంతరం వేద పండితులు 200 నాళాయిర దివ్య ప్రబం దాలను పఠించారు. 12 మంది ఆళ్వార్లకు పరిచట్టం కట్టి పూల మాలలు

మిగతా 2 లో...

## రోజురోజుకు పెరుగుతున్న ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు

**- రైతుల్లో తీవ్ర భయాందోళన**



పినపాక,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి): ఉమ్మడి పినపాక మండలంలో ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు రోజురోజుకు పెరుగుతూ రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత నెల రోజుల వ్యవధిలోనే వివిధ గ్రామాల పరిధిలో మొత్తం 8 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగిలించబడడం స్థానికంగా కలకలం రేపుతోంది. ముఖ్యంగా నాట్ల సీజన్ నడుస్తున్న ఈ సమయంలో విద్యుత్

మిగతా 2 లో...

## ఆపద సమయంలో స్వీయ రక్షణకై కరాటే కుంగ్-ఫూ క్రీడలు నేర్చుకోవాలి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 21 ప్రజా జ్యోతి : ఆపదల సమయంలో తమని తాము రక్షించుకోవడానికి స్వీయ రక్షణ కరాటే క్రీడలను నేర్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు దివంగత ధంసలిపురి వెంకట్ విజయకుమారి ల జ్ఞాపకార్థం గా ప్రణీత్ కరాటే అకాడమీ ల ఆధ్వర్యంలో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి జూనియర్ కరాటే,కుంగ్–ఫూ క్రీడా పోటీలను ఆదివారం పాల్వంచలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల క్రీడాకాను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆత్మ రక్షణ స్వీయ రక్షణల కోసమే కరాటే వంటి క్రీడను తమ పిల్లలకు తల్లిదండ్రులు నేర్పించాలన్నారు.విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో అంతర్జాతీయ ఖ్యాతి పొందాలని

మిగతా 2 లో...

## లక్ష్యసాధనకై దృష్టి సారించాలి...




(మొదటి పేజీ తరువాయి... )

చిత్రపటానికి పూలమాల వేసి వందేమాతర గీతం ఆలపించిన అనంతరం విద్యార్థులను యువకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ డిగ్రీ ఇతర కోర్సులు చేసుకుంటూ ఉన్నత చదువులు చదవడానికి ఐఐటి, ఎయిమ్స్, నీట్ కోచింగ్ తీసుకొని మంచిర్యాంకును బట్టి సీట్లు సంపాదించుకొని వివిధ హోదాలలో ఉద్యోగాలు పొందవచ్చని ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే జీవితంలో తప్పకుండా ఉన్నత స్థానంలో ఉంటారని అందుకు సంబంధిత ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలు రోజువారి పాఠాలతో పాటు వీటి గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువకులు వ్యవసాయం , మన గ్రామంలోనే దొరికే సహజ వనరులతో కుటీర పరిశ్రమల లాంటివి పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని, చదువుకున్న యువకులు ఖాళీగా ఉండకుండా తమకు నచ్చిన రంగాన్ని ఎన్నుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎంఈఓ సమ్మయ్య, అగ్రికల్చర్ ఏడి తాతారావు, డాక్టర్ సోమరాజు దొర, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో మినీ స్టేడియం నిర్మాణంకు కృషి చేస్తా...



(మొదటి పేజీ తరువాయి... )

ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సహపడకుండా పట్టుదలతో ఆడి గెలిచే అంతవరకు ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా విజయం వరిస్తుందని క్రీడాకారుడు బరిలో దిగేటప్పుడు గెలుస్తామనే ధీమాతో జట్టును సక్రమమైన పద్ధతిలో సలహాలు సూచనలు ఇచ్చుకుంటూ ఆట ఆడితే తప్పనిసరిగా విజయం సాధించవచ్చని, గెలిచిన జట్టు ఓడిన జట్టుకు ప్రశంసించి గెలవడానికి ప్రయత్నించాలన్నారు. అలాగే ఫుట్ బాల్ క్రీడ మాత్రమే కాకుండా అన్ని క్రీడలలో మక్కువ పెంచుకొని ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేయాలని అన్నారు. ఈనెల 26 నాడు జరిగే జిల్లా స్థాయి క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని అలాగే ఫుట్బాల్ క్రీడలు ప్రాచుర్యంలో రావడానికి భద్రాచలం క్లబ్ సభ్యులు యువకులను గుర్తించి వారికి ప్రతిరోజు ఫుట్బాల్ క్రీడలు ఆడిపించాలని అన్నారు. అనంతరం అండర్ 14 అశ్వాపురం ఫుట్బాల్ క్రీడలు ప్రారంభించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం క్రీడాకారులకు ఫుట్బాల్ క్రీడా పరికరాల చెట్లను మరియు క్రీడా దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో చందు, సలీం, మన్మధ, రాజు, రామిరెడ్డి, జీఎస్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**పాల్వంచను ప్రగతి పథంలో తీసుకెళ్దాం**

**థర్మల్ పవర్ స్టేషన్ కు కృషి చేస్తా**

**జగన్ జన్మదిన వేడుకల్లో నల్ల సురేష్ రెడ్డి**



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను హెచ్ కన్వెన్షన్ హాల్ అధినేత నల్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ పట్టణ, మండలంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాల్వంచ కొత్తగూడెం ప్రాంతానికి చెందిన జగన్ అభిమానులు పట్టణంలో భారీ చక్రవాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల లో రోగులకు పాలు, పండ్లు, పంపిణీ చేశారు . అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగన్ అభిమానుల సమక్షంలో సురేష్ రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాల్వంచ పరిసర ప్రాంతంలో అభివృద్ధి ఆర్థిక వనరులను ఏ విధంగా ఉపయోగించుకొని ప్రభుత్వం ద్వారా అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం ప్రయత్నం చేస్తానని, రాజకీయాలు అతీతంగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని.. రాబోయే భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు నిర్వహించుకుందాం అన్నారు , ప్రధానంగా పాల్వంచలో విద్యుత్ కర్మాగారాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని, యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూస్తానని , వైయస్ జగన్ ను విజయవాడలో కలిసేందుకు పాల్వంచ నుండి ప్రత్యేక వాహనాలు ద్వారా యువకులను తీసుకువెళ్లి పట్టణ అభివృద్ధి పై చర్చించడమే కాకుండా అవసరమైతే పాల్వంచకు వైఎస్ జగన్ ను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తానన్నారు, రానున్న రోజుల్లో వైయస్ జగన్ అభిమానుల సహకారంతో కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో జగన్ అభిమానులు అరుణ్ కుమార్ రెడ్డి, తుమ్మల శివారెడ్డి, సంధిపట్ల శ్రీనివాస్ రెడ్డి ,గంగుల నరేందర్ రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, సామా వెంకటరెడ్డి, ఉత్తరా చారి, బి కృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పలువురు యువకులతో పాటు కొత్తగూడెంకు చెందిన పలువురు జగన్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో స్వీయ రక్షణకై కరాటే కుంగ్-పూ క్రీడలు నేర్చుకోవాలి



(మొదటి పేజీ తరువాయి... )

కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువా మోమెంటులతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకు లు తడికమల్ల ప్రణీత్, జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి,కేటీపీఎస్ ఎస్పిఎఫ్ ఆర్ఐ రామారావు,పట్టణ పోలీస్ ఎస్ఐ కళ్యాణి,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వి నరేష్,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వరరావు, కిక్ బాక్సింగ్ ఛాంపియన్ క్రీడాకారిణి సింధు తపస్వి,డి వెంకట్ కుమార్తె భోగిని సౌమ్య, అల్లుడు బోగిని శ్రీను,కుమారులు దంసలపూరి చైతన్య ,దంసలపూరి సాయి కృష్ణ,లతో పాటు బందేల అన్వేష్,కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, బద్ది కిషోర్,కాపర్తి వెంకటాచారి,చాంద్ పాషా,కట్ట సోమయ్య,కటుకూరి శేఖర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు

(మొదటి పేజీ తరువాయి... )

సరఫరా నిలిచిపోవడంతో రైతులు సాగు పనులు పూర్తిగా ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.పంటలకు కీలకమైన ఈ సమయంలో మోటార్లు పనిచేయకపోవడం, నీటిపారుదల సదుపాయాలు లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల నాట్లు ఆలస్యం కావడంతో దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్లు దొంగిలించబడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఎక్కువ సమయం పడుతుండటంతో పాటు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో కూడా ఆలస్యం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో రైతులు పోలీసు శాఖతో పాటు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రివేళల్లో పంట పొలాల వద్ద భద్రత లేకపోవడం వల్లే దొంగతనాలు పెరుగుతున్నాయని, గస్తీని పెంచాలని సూచిస్తున్నారు. అలాగే ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కంచెలు, లాకులు ఏర్పాటు చేయడం, సీసీ కెమెరాలు అమర్చడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.దొంగతనం జరిగిన ప్రాంతాలను విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, దొంగతనాల నివారణకు పోలీసు శాఖతో సమన్వయం చేసి అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో సాగుకు ఆధారమైన విద్యుత్ వ్యవస్థను కాపాడుకోవడం అందరి బాధ్యత అని రైతులు, అధికారులు అభిప్రాయపడుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కూర్మావతారంలో భద్రాద్రి రామయ్య







(మొదటి పేజీ తరువాయి... )

వేసి తులసీ దళాలు సమర్పిం చారు. అనంతరం కూర్మావతారంలో అలంకరించిన స్వామివారిని బేడా మండపంకు తీసుకొచ్చారు. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. దీంతో క్యూలైన్లు, సర్వదర్శనం లైన్లు భక్తులతో నిండిపోయాయి. కూర్మావతారంలో ఉన్న స్వామివారికి భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**నేడు వరాహావతారంలో స్వామి వారి దర్శనం**

అధ్యయనోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి సోమవారం వరాహావతారంలో దర్శనమివ్వనున్నారు. ప్రజా సృష్టి చేద్దామ నురున్న స్వాయంభువుడితో పాటు బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటి లో మునిగి ఉన్న భూమిని బయటకు తీయ దానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోకకంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరిం చి భూమిని రక్షించాడు. రాహు గ్రహ బాధ. లున్న వారు ఈ అవతారంలో ఉన్న స్వామిని దర్శిస్తే విముక్తులవుతారని ప్రతీతి.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించే ప్రయత్నం చేస్తోందని అన్నపురెడ్డిపల్లిలో కాంగ్రెస్ నిరసన



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అశ్వరావుపేట శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించాలనే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం గాంధీ ఆశయాల ప్రతీక అని, ఆ పథకం ద్వారా కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి లభిస్తోందని తెలిపారు. గాంధీ పేరును తొలగించవద్దని, పథకానికి కేటాయించే నిధులను తగ్గించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రమణ, పర్సా వెంకట్, అన్నపురెడ్డిపల్లి మండల యువజన నాయకుడు వేముల నరేష్, దుబ్బాకుల రాము, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చల్ల వెంకట్రావు, మాయార క్రిష్ణయ్య, ఎల్లయ్య, కటం రాజు, లక్ష్మారెడ్డి, మర్రిగూడెం సర్పంచ్ కట్ట శివనరసింహారావు, చిత్తం నరసింహ, శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ముఖ్య నాయకులు మరియు అన్నపురెడ్డిపల్లి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**పాల్వంచ (టౌన్), డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో నల్ల సురేష్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమ వెంకటరెడ్డి, సురసాని కిరణ్‌రెడ్డి సమక్షంలో పార్టీలకు అతీతంగా, మతాలు–కులాలకు అతీతంగా ఐక్యతా వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 150 బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టగా, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. జన్మదిన వేడుకల్లో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, సిపిఐ సెక్రటరీ గుండాల నాగరాజు, అజ్మీర జగదీష్, తేజవతి కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచులు మార్గం అంకయ్య, ఇట్టబోయిన రాజశేఖర్, భువన సుందర్‌రెడ్డి, దయాకర్, వెంకట్రామయ్య, గార్ల శ్రీను, జక్కుల సురేష్, జక్కుల శ్రీశైలం, గుండాల వెంకటనారాయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, కూరాకుల వెంకన్న, ఇట్టబోయిన రాము, రవీందర్ తదితరులు హాజరయ్యారు.అదేవిధంగా పాల్వంచ నుంచి శివారెడ్డి, అరుణ్‌రెడ్డి, కొత్త వెంకటరెడ్డి, సామ సంపత్‌రెడ్డి, టేకుల సంతోష్‌రెడ్డి, పాతూరి రామ్మోహన్‌రెడ్డి, పాతూరు రవీందర్‌రెడ్డి తదితరులు కూడా పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహాన్ని అందించారు. కార్యక్రమం ప్రజల ఐక్యతను చాటేలా విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వ కారణం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:** క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్‌లకు కలెక్టర్ అభినందించారు, గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (ఎస్ జి ఎఫ్) టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక

- **అధ్యక్షులుగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్వి కిషోర్**



**భద్రాచలం, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఆదివారం భద్రాచలంలోని స్థానిక రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్ లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ,ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ భద్రాచలం),ట్రెజరర్ గా సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక) లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు ( ఎల్ ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ ( శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం) ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు ( బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక), ఆర్ గౌరీ శంకర్ ( శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా(న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు), జయ మనికంఠ( గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి సురేష్ (సమత స్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ) లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్స్ గౌడపర్తి రాంబాబు, కోటిరెడ్డి, శ్రీనివాస్,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జననేత వైఎస్ జగన్ జన్మదినం.. జగమంతా సంబరం



**టేకులపల్లి. డిసెంబర్21,ప్రజా జ్యోతి:** వైయ స్ఆర్ సీపీ అధినేత జననేత మా జీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మో హన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను టేకులపల్లి లో వైయ స్ఆర్ సీపీ శ్రేణులు, వైయస్సార్ అభిమానులు, భూక్య బాలాజీ, అంతోటి రాకేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైయస్.జగన్ మోహ న్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమంలో భాగంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్లు అందజేశారు.బోడ్ రోడ్ సెంటర్లో వృద్ధులకు,బాలింతలకు పండ్లు,బ్రెడ్లు అందజేశారు.వేడుకల్లో జగన్ అభిమానులు ,అంతోటి రాకేష్,అజయ్, బోడ నాగి,కాలే అభినయ్, బానోత్ రామస్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుడి సేవా గుణం



**చర్ల ,డిసెంబర్ 21 :(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో ఆదివారం స్థానికంగా నాయి వృత్తి నిర్వహిస్తున్న తోటపల్లి రమణ తేగడ లో కులవృత్తి చేసుకుంటూ చదువుకుంటున్న విద్యార్థుల ఏదో చేయాలి అని ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం నిర్వహించారు. వనవాసి విద్యాలయంలో చదువుకుంటున్న 25 మంది విద్యార్థులకు ఉచితంగా క్షవరం చేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు.వనవాసి విద్యార్థులు సాయం చేయాలనే ఉద్దేశంతో గత మూడు నాలుగు సంవత్సరముల నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య పిల్లల భవిష్యత్తు అని నా వృత్తి ద్వారా చిన్న సహాయం చేయగలిగితే అదే నా సంతోషం అని అన్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది చేయాలని ఆకాంక్షించారు. నాయి బ్రాహ్మణుడి ఈ ప్రయత్నం సమాజానికి మంచి సందేశం ఇస్తోందని భవిష్యత్తు లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయటానికి కృషి చేస్తా అన్నారు .

## పోలీసులు విస్తృత తనిఖీలు

**బూర్గంపహాడ్, డిసెంబర్21 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలి నందు ఎస్ఐ మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు ముమ్మరం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. రహదారి పై వస్తున్న ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి, వాహనదారుల లైసెన్స్ లను పరిశీలించారు. వారికి జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ నాగభిక్షం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వనవాసికి బియ్యం వితరణ




**చర్ల, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు రైస్ పేట గ్రామానికి చెందిన పోలిన నవీన్ – నందిని దంపతులు వీరి కుమార్తె లాశ్రిత జన్మదినం సందర్భంగా 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసారు. మాట్లాడారు విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులతో పాటు వనవాసీ సంస్దకు పేరు ప్రతిష్టతను తీసుకురావాలని అన్నారు. వనవాసీ నిలయకమిటీ ఉపాద్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్ మాట్లాడుతూ లాశ్రిత జన్మదినం సందర్భంగా నిలయంకు వితరణ అందచేసిన నవీన్ దంపతులకు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్టులు ,టైలు వితరణ



**చర్ల, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం ఎంపీపీఎస్ చిన్న ముసిలేరు పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించగా ఈ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు . ఈ సమావేశంలో పాఠశాల ప్రధనోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాల కు పంపిస్తే క్రమ శిక్షణ తో పాటు చదువు సంస్కారం వస్తుంది అని విద్యార్థులకు బలమైన ఆహారం పెట్టాలని అన్నారు . ఈ సందర్భగా కోడిరెక్కల కోటేశ్వరరావు వారి దాతృత్వాన్ని చాటుకొని 10000 వేల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు టై లు, బెల్టులు, బడ్జెస్ , ఐ డి కార్డ్స్ , వితరణ చేసారు వారి దాతృత్వాన్ని తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విధం గా దాతలు ముందుకు వచ్చి పాఠశాల అవసరాలు తీర్చాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది , విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 19 పంచాయతీ ల్లో నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం




**ములకలపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:** మండలంలోని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల కొలువుకు రంగం సిద్ధమైంది. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన వారితో నేడు అనగా 22వ తేదీన (సోమవారం ) ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం మరియు ఆయా పంచాయతీల మొదటి సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జరిగే ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు అందరూ నిర్ణీత సమయానికి హాజరై పదవీ బాధ్యతలు స్వీకరించాలని కోరారు.ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే నిర్వహించే తొలి సమావేశంలో గ్రామాల్లో చేపట్టాల్సిన అత్యవసర పనులు, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

# జిల్లాలో ఉన్న దర్శనీయ స్థలాలను పర్యాటకులు దర్శించుకునేలా ప్రణాళిక రూపొందించాం

- **29, 30 తేదీల్లో పర్యాటక ఫెస్టివల్ నిర్వహణ**
- **ఏరు ఫెస్ట్-2025 ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్**





**భద్రాచలం, డిసెంబర్ 21 , ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న దర్శనీయ స్థలాలను పర్యాటకులు దర్శించుకునేలా ప్రణాళికల రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ పేర్కొన్నారు. భద్రాచలంలో ఆదివారం భద్రాచలంలోని ఏరు ఫెస్టివల్ మరియు గోదావరి కరకట్టల పక్కన కల్చరల్ ప్రోగ్రామ్ కు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం మరియు ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు వచ్చే భక్తులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన పర్యాటక స్థలాలను కనువిందు కలిగించేలా ఏర్పాటు చేస్తామని అన్నారు ఈనెల 29, 30 తేదీలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం నకు సంబంధించిన అన్ని ఏర్పాట్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. బెండలపాడు కనిగిరి గుట్టలు, కిన్నెరసాని ప్రాజెక్టు, దుమ్మగూడెం మండలంలోని బొజ్జిగుప్ప గ్రామం, అలాగే గోదావరి కరకట్టల దగ్గర కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహణ, ఆదివాసి మరియు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలచే ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కనివిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున పర్యాటకులు, భక్తులు మరియు భద్రాచలం పట్టణ ప్రజలు తప్పనిసరిగా ఈ కార్యక్రమాలకు వచ్చి తనివి తీరా తిలకించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే గోదావరి రివర్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం పెద్ద ఎత్తున చేపడుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్, ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ రాము, డి ఈ రవితేజ, దేవస్థానం డి రవీందర్, ఏపీఎం త్రిగుణ, జగదీశ్వర్, జిపిఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరిజన దర్బార్

**భద్రాచలం, డిసెంబర్ 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గం

- **జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి**

**ములకలపల్లి, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి :** గ్రామీణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ పేరు ను తొలగించడం దుర్మార్గపు చర్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఎఐసిసి, డిసిసి అధ్యక్షులు తోట దేవి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 20 సంవత్సరాల క్రితం సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 100 రోజులు ఉపాధి అందేలా గ్రామీణ ప్రాంతాలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారని, 20 సంవత్సరాలుగా పేదల ఆకలి తీర్చే పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరు తొలగించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. అహింసే మార్గంగా భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం యావత్ భారత ప్రజలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పెరు మార్పు ను విరమించుకోని, మహాత్మా గాంధీ పేరుతో పథకాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే తిరుపతి రెడ్డి, కొప్పుల రాంబాబు, శనగపాటి రవి, పువ్వాల మంగపతి, కరుటూరి కృష్ణ, వాడే శేషగిరి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీని అవమానపరిచిన మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

- **రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:** భారతదేశానికి అహింసా సిద్ధాంతంతో స్వాతంత్రం సముపార్జించి పెట్టిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ పేర గ్రామీణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, డిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పాల్వంచలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కొత్వాలతోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గాంధీజీ చిత్రపటాలు చేత పూని విగ్రహం వద్ద నిరసన తెలిపారు.కొత్వాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల బతుకుతెరువు కోసం గత 20 సంవత్సరాలుగా క్రితం సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో 100 రోజుల ఉపాధి హామీ అందేలా చర్యలు చేపట్టిందన్నారు.కేంద్రంలో మోడీ,అమిత్ షా ల నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అధికార మదంతో గాంధీ పేరును తొలగించి భారత ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం మహా త్మా గాంధీ పేరును తొలగించకుండా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కొత్వాల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ , ,ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి,కట్ట సోమయ్య,ఎస్.కె చాంద్ పాషా మాలోత్ కోటి నాయ క్,కటుకూరి శేఖర్,డిష్ నాగేశ్వరరావు,అడేపు చిన్న వెంకటరామయ్య, అజ్మీర జగదీష్,తేజావత్ కిషోర్, సాంబయ్య,వై వెంకటేశ్వరరావు, బ్యాంక్ చారి, అనా సి శ్రీను,ఎస్ కే బాషా, సంగెం చారి,హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ





**చర్ల, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పంచాయతీ సర్పంచ్ లుగా, ఉపసర్పంచ్ లుగా , వార్డు మెంబర్లుగా గెలిచిన సందర్భంలో చర్ల లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు .ఈ ర్యాలీకి భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న పాల్గొన్నారు .తొలుత సత్యనారాయణపురం గ్రామంలో గెలుపొందిన అభ్యర్థులతో పాటు 200 మంది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో పొదెం వీరయ్య సమక్షంలో చేరటం జరిగినది. ఈ సందర్భంగా చర్ల మండలంలో భారీ ర్యాలీ నిర్వహించగా కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థులు కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ధర్మమే గెలుపొందినదని మరొక్కసారి రుజువైందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ జెండాను ఎగిరేలా చేసిన పొదెం వీరయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గెలుపొందిన అభ్యర్థులు పంచాయితీ పరిధిలో సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నదని ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా గెలుపొందిన వారిలో కాంగ్రెస్ బలపరిచిన వారే ఎక్కువ మంది ఉన్నారని వీటన్నిటిని చూస్తే పేదల అభివృద్ధికి కట్టుబడినది కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని రుజువైందని అన్నారు . ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పోదాం వీరయ్య మాట్లాడుతూ చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన వారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా వారు అనుకున్నది సాధించలేకపోయారని కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసే వారిపై సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకుంటామని , ఇసుక ర్యాంపులతో పెత్తనం చెలాయించాలని చూస్తే ఉరుకునేది లేదని అన్నారు .ఈ విజయంతో ఇదే జోరుని కొనసాగిస్తూ రానున్న ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను గెలిపించి మండల అభివృద్ధికి దోహదపడాలని ప్రజలను కోరారు. పంచాయతీ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరైతే కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నిబద్ధత గల కార్యకర్తలుగా , నాయకులు గా ఉన్నారో వారందరికీ రానున్న రోజుల్లో సముచిత స్థానాలు కల్పించే దిశగా ప్రయత్నాలు సాగిస్తామని గెలుపొందిన పంచాయతీ సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు, వారి యొక్క పంచాయతీలు అభివృద్ధి చెందేలాగా ప్రయత్నాలు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ,ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ,మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఇర్పా శాంత, చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ పరుచూరి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాది రవి, బండారు రామకృష్ణ ,రాయుడు, గెలుపొందిన అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా వై యస్ జగన్ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ములకలపల్లి మండలంలో శనివారం అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని జగన్నాథపురం, ముత్యాలంపాడు, మరియు నర్సాపురం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. పార్టీ జెండాలు చేతబూని, "జై జగన్" అంటూ నినాదాలు చేస్తూ యువత మరియు అభిమానులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ వీధులన్నీ వైఎస్సార్‌సీపీ జెండాలతో కళకళలాడాయి.ర్యాలీ అనంతరం జగన్నాథపురం మెయిన్ సెంటర్లో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజల పక్షాన పోరాటం సాగించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపి నాయకులు ఉమ్మడి జగన్నాథపురం పంచాయతీ మాజీ సర్పంచ్ సోయం కృష్ణ,సురభి సత్యం, బొల్లిపల్లి సురేష్ , లోకేంద్ర,మిడియం హరినాథ్,చెన్నారావు, గాదె గోని వెంకటేష్ గౌడ్ , తాటి రామణ బాబు,మడకం రవి,నరసింహారావు,పిడియాల నరేష్ అనుబంధ విభాగాల సభ్యులు మరియు జగన్ అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం

- కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి:** రెండేళ్ల విరామం తరువాత అన్నపురెడ్డిపల్లి మండలంలో గ్రామపంచాయతీ పాలకవర్గాలు మళ్లీ కొలువుదీరనున్నాయి. తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు నేడు అధికారికంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీంతో గ్రామ పాలనకు తిరిగి ఊపొస్తుందని గ్రామస్తులు భావిస్తున్నారు.పాలకవర్గం లేకపోవడంతో గత రెండేళ్లుగా నిరాదరణకు గురైన గ్రామ పంచాయతీ భవనాలకు శనివారం నుంచి కార్యదర్శులు మరమ్మత్తులు, రంగులు వేసే పనులు చేపట్టారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో మొత్తం 10 గ్రామపంచాయతీలు ఉండగా, అందులో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగతా గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించడంతో మొత్తం 10 మంది సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు.కొత్త పాలకవర్గాలు కొలువుదీరేందుకు అవసరమైన ఏర్పాట్లను గ్రామపంచాయతీ స్థాయిలో పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించకపోయినప్పటికీ, గ్రామపంచాయతీల జనరల్ ఫండ్స్ ద్వారా భవనాలకు రంగులు వేయడం, కిటికీలు, తలుపులకు మరమ్మత్తులు చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ సీటుతో పాటు వార్డు సభ్యులకు కొత్త కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు.గత రెండేళ్లుగా గ్రామపంచాయతీల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో పాలనలో ఆ లోటు స్పష్టంగా కనిపించిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ప్రజాప్రతినిధులు, ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు ఆసక్తిగా ఎదురుచూశారు. ఈ రెండు ఏండ్ల ఎదురుచూపుకు ముగింపు పలుకుతూ గ్రామాల్లో ప్రధానమైన ఓట్ల పండగకు తెరపడింది.నూతనంగా ఏర్పడుతున్న పాలకవర్గాలు గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## ఇరుముడి కట్టి శబరిమల కు పయనం



**గుండాల ప్రజా జ్యోతి.** 21. 41 రోజులపాటు దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు పయనమై వెళ్లారు ఆదివారం మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఆంజనేయ స్వామి గుడి ముందు పూజలు చేసిన స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్లారు అయ్యప్ప మాల వేసుకొని 41 రోజులపాటు కఠిన దీక్ష చేసిన అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరి వెళ్లారు కట్టిన అనంతరం హైస్కూల్ నుండి మండల కేంద్రంలోని వీధులలో నగర సంకీర్తన ఘనంగా నిర్వహించి అనంతరం శబరిమలకు పయనమయ్యారు ఈ కార్యక్రమంలో తౌడోజు సురేష్ గడ్డం నారాయణ గురుస్వాముల ఆధ్వర్యంలో 40 మంది స్వాములు ఇరుముడి కట్టుకున్నారు

## తాళ్లపాయి సర్పంచ్, వార్డు సభ్యులకు టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ సన్మానం





**ములకలపల్లి, డిసెంబర్ 21, ప్రజాజ్యోతి :** తాళ్లపాయి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గడ్డం సుజాత–ఉదయ్ దంపతులు, వార్డు సభ్యులు కొండ్రు రవి, కనితి బుల్లిబాబు, మడకం రాఘవమ్మలను టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆదివారం పొగళ్ళపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామపంచాయతీలోని ప్రజలందరికీ నాణ్యమైన సేవలు అందిస్తూ, నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తాళ్లపాయి గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం, కృషి ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచులు గడ్డం సుజాత, తుర్రం శ్రీను టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావును సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తాండ్ర బుచ్చిబాబు, కోండ్రు సుందర్ రావు, ఇనుగంటి రాము, మడకం రమేష్, సోడే సాయి, కుమ్మరాజు శ్రీను, పురేటి నరసింహారావు, మాజీ వైస్ ఎంపీపీ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.